వీర తెలంగాణ కేసరీ రెజ్లింగ్‌లో ప్రతిభ

విజేతలకు పతకాలను అందచేస్తున్న ఎమ్మెల్సీ కవిత

ధన్వాడ, ఏప్రిల్ 15: హైదరా బాద్‌లో మూడురోజులుగా నిర్వహిస్తున్న వీర తెలంగాణ కేసరీ రెజ్లింగ్ పోటీల్లో ధన్వాడ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి బంగారు, వెండి పతకాలను సాధించినట్లు రెజ్లింగ్ కోచ్ రామ్మోహన్ గౌడ్ తెలిపారు. బంగారు పతకం విజేతగా నాగలక్ష్మి, వెండి పతకాన్ని గీత గెలుచుకున్నట్లు పేర్కొన్నారు. విజేతలకు మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కవిత బహుమతులను అందజేశారని తెలిపారు. ధన్వాడ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబ్చడంపై పలువురు అభినందించారు.

వాల్మీకులను ఎస్టీలో చేర్చేవరకు పోరాడుతా

● పాలమూరు ఎంపీ డీకే అరుణ

ఎంపీని సన్మానిస్తున్న వాల్మీకి సంఘం నాయకులు

మరికల్, ఏప్రిల్ 15: వాల్మీకులకు కుల వృత్తి లేదని, కులవృత్తి లేని కులం వాల్మీకి బోయలని, వాల్మీకులను ఎస్టీలో చేర్చేవరకు వారికి అండగా ఉంటానని పాలమూరు ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించి సన్మాన కార్యక్రమంలో ఎంపీ పాల్గొని మాట్లాడారు. కర్ణాటక తోపాటు ఏపీలోని శ్రీకాకుళం జిల్లాలో వాల్మీకులను ఏస్టీలుగా పరగణిస్తారని, ఒక రాష్ట్రంలో ఎస్టీలుగా, మరోక రాష్ట్రంలో బీసీలుగా గుర్తించడం తగదన్నారు. అనంతరం వాల్మీకి బోయ మోహన్ ఇటీవల ప్రకటించిన ఆర్మీ ఉద్యోగానికి ఎంపిక కావడంతో మోహన్‌ను ఎంపీ సన్మానించారు. కార్యక్రమంలో మండలా ధ్యక్షుడు ఆంజనేయులు, రాష్ట్ర అధ్యక్షుడు కుర్మన్న, జిల్లా నాయకులు నర్సింహులు, శ్రీనివాసులు, రాములు, తిరుపతయ్య, ఆశప్ప, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి వాల్మీకి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పాం తోటలను విస్తరించాలి

● క్షేత్ర పరిశీలన చేసిన శాస్త్రవేత్తల బృందం

గుండేడులో ఆయిల్ పాం తోటను పరిశీలిస్తున్న బృందం

బాలానగర్, ఏప్రిల్ 15: జిల్లాలోని అన్ని మండలాల్లో ఆయిల్‌పాం తోటలను మరింతగా విస్తరింపజేయాలని ఆయిల్‌పాం నిపుణులు డాక్టర్ పొన్ను స్వామి, తెలంగాణ ఉద్యానశాఖ అదనపు డైరెక్టర్ సరోజ దేవి అన్నారు. మండలంలోని గుండేడుకు చెందిన రైతు సట్టి నర్సింహారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఆయిల్‌పాం తోటలను మంగళవారం శాస్త్రవేత్తల బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ పొన్ను స్వామి తదితరులు మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాతో పోలిస్తే మహబూబ్‌నగర్ జిల్లాలో ఆయిల్‌పాం తోటలు ఆశాజనకంగా ఉన్నాయన్నారు. ఐదేండ్లలో జిల్లాలో ఆయిల్‌పాం తోటలు సుమారు 4500 ఎకరాలకు విస్తరించాయన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అధికారులు, ఆయిల్‌పాం నిపుణులు రైతులతో మాట్లాడారు. నూనెగింజల అభివృద్ధి డైరెక్టరేట్ (హైదరాబాద్) వ్యవసాయశాఖ, రైతు సంక్షేమశాఖ ఆధీనంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్‌పాం తోటల సాగుపై జాతీయ స్థాయిలో పరిశీలన చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉద్యాన శాస్త్రవేత్త విజయ కృష్ణ, ఉద్యాన శాఖ జిల్లా అధికారి వేణుగోపాల్, ఏరియా మేనేజర్ బాల్‌రాజ్, రైతులు ఆదిరమణా రరెడ్డి, శ్రీశైలం, మురళీధర్‌రెడ్డి, వెంకటయ్య, ఉద్యాన అధికారి మహేందర్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Avula Kranthi Kumar S/o Avula Balraj, aged 32 years, Occ: Pvt. Employee, R/o H.No.1-7-89/18, Monappagutta, Mahabubnagar, **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు పెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house No.1-7-89/18, extent 140 Sq. yards, ACC sheet plinth area 430 Sq. fts., situated within the limits of Monappagutta, Mahabubnagar. **bounded by: East:** 15 ft road, **West:** H.No.1-7-89/19, **North:** 6.6 Ft lane, **South:** H.No.1-7-89/16 and 1-7-89/17.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

BEFORE THE SOLE ARBITRATER/ DUPTY. REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No. 369 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
G.Shiva Jyothi and Others ...OPPONENTS
NOTICE
3. B. Srinivasulu S/o B. Chandraiah, Aged: 41 years, Occ: School Asst. Emp. ID: 1752347, O/o. ZPHS Yedira, at Mahabubnagar, R/o. H. No. 14-2-90/C/A/1, Srirama colony, Christianpally, Mahabubnagar, Cell No. 8897155001.
4. T. Vandana D/o.T. Chenna Keshavulu, Aged: 36 years, Occ: School Asst. English, O/o. Govt. High School, Police Line, at Mahabubnagar, R/o: H. No. 14-2-90/C/A/1, Srirama colony, Christianpally, Mahabubnagar, Cell No. 9550908908.
5. M. Prasad S/o M Srinivasulu, Aged: 44, Occ: School Asst., O/o. ZPHS Wanaparthy Town & Dist, R/o. H. No. C-315, Komireddy pally Village, Addakal Mandal, Mahabubnagar Dist, Cell No. 9866039627.
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On **19-04-2025** at **11-30 A.M.** for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

BEFORE THE SOLE ARBITRATER/ DUPTY.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No. 167OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
Annapurna and Others ...OPPONENTS
NOTICE
1. B. Annapurna D/o. B. Jangaiah, Aged: 39 years, Occ: MPHAF (II ANMS), O/o. Primary Health Centre, Balanagar Village and Mandal, Mahabubnagar dist, R/o. H. No. 1-87, Bodajanampet Village, Balanagar Mandal, Mahabubnagar Dist.
3. K. Molgulappa S/o. K., Buggappa, Aged: 48 years, Occ: Additional programming officer, O/o. Mandal Praja Parishat(MPP), Maddur Village and Mandal, Narayanpet Dist, H.No. 2-6-57/D/1/, Singar base Narayanpet Town and Dist.
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On **19-04-2025** at **11-30 A.M.** for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

పునరావాసంలో పనులు వేగిరం చేయాలి

● పాలమూరు కలెక్టర్ విజయేందిరబోయి
● పునరావాస కేంద్రం పనుల పరిశీలన

జడ్చర్ల, ఏప్రిల్ 15: మండంలోని ఉదం డాపుల్ రిజర్వాయర్ ముంపు బాధితులకు సంబంధించిన పునరావాస కేంద్రంలో గ్రామాల వారీగా మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ విజయేందిర బోయిఅధికారులకు ఆదేశించారు. మంగళవారం మండలంలోని దేవునిగుట్టతండా సమీపంలో గల ఉదం డాపుల్ ముంపు గ్రామాల నిర్వాసితుల కోసం చేపట్టిన పునరావాస కేంద్రం పనులను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులతో సమీక్షించారు. అదేవిధంగా దేవునిగుట్టతండా వద్ద రేగడిపట్టికుండా, చిన్నగుట్టతండా, వల్లూరు, ఉదం డాపుల్, తుమ్మలకుంటతండా, ఒంటిగుడిసెతండా ముంపు గ్రామాల నిర్వాసితులకు లొకేషన్ 1, 2 ప్రాంతాల్లో చేపట్టిన పనులను అదనపు కలెక్టర్ మోహన్ రావు, ఆర్డీవో, ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి కాలినడకన పునరావాస కేంద్రంలో పనుల ప్రగతిని పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులతో మాట్లాడారు. పునరావాసకేంద్ర లొకేషన్-1లో రేగటిపట్టితండా, చిన్న గట్టుతండా ముంపు గ్రామాలకు 151ప్లాట్‌లలో చేపట్టిన మిషన్ భగీరథ తాగునీటి సరఫరా పైప్‌లైన్, ట్యాంకుల నిర్మాణ పనులు, డ్రైనేజీలు, విద్యుత్ పనులు పూర్తి చేయడం జరిగిందని అధికారులు వివరించారు. ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణం చేయనున్న స్థలాన్ని పరిశీలించారు. మిగిలిన పనులను వెంటనే పూర్తి చేసి నిర్వాసితులకు ప్లాట్‌లు కేటాయించడానికి సిద్ధం చేయాలని సూచించారు. అదేవిధంగా లొకేషన్-2లో వల్లూరు, ఉదండాపుల్, తుమ్మలకుంట తండా, ఒంటిగుడి సెతండా, శ్యామగడ్డతండా ముంపు గ్రామాల నిర్వాసితులకు చేపట్టిన పనులను పరిశీలించి మాట్లాడారు. రిజర్వాయర్ నిర్వాసితులు తమ సమస్యలను కలెక్టర్‌కు తెలుపగా వాటిని పరిష్కరించడం జరుగుతుందని వారికి తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ కలెక్టర్ మధుసూదన్, ఆర్డీవో నవీన్, ఇరిగేషన్ ఎస్ఈ చక్రధరం, మిషన్ భగీరథ ఎస్ఈ జగన్మోహన్, సర్వే లాండ్ రికార్డ్స్ ఏడీ కిషన్‌రావు, ఇరిగేషన్ ఏఈలు రమేశ్, ఉదయ్‌కుమార్, ఇంట్రా ఈఈ పుల్లారావు, మౌలిక విద్యా సదుపాయాల సంస్థ ఈఈ రాంచందర్, తాసీల్దార్ నర్సింగరావు, డీఈలు, ఏఈలు తదితరులు ఉన్నారు.

దేవునిగుట్టతండా వద్ద పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

3500 లబ్ధిదారులను ఎంపిక చేయాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 15: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను నియోజకవర్గానికి 3500 మందిని ఎంపిక చేయాలని కలెక్టర్ విజయేందిర బోయిఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, డీపీఎం, ఏపీఎంలతో వెబ్‌ఎక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, మహిళా శక్తి స్వయం సహాయక సంఘాలు, బ్యాంకు లింకేజీ, ఉపాధి హామీ పథకం, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, ఎల్ఆర్ఎస్ తదితర కార్యక్రమాలపై సమీక్షించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో వెంకటేశ్వర్లు, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శంకరాచారి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, డీఆర్డీవో నర్సింహులు, అదనపు పీడీ భోజప్ప, డీపీవో పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

జడ్చర్లటౌన్, ఏప్రిల్ 15: జడ్చర్ల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని జాతీయ రహదారిపై జమ్‌జమ్ హోటల్ ఎదురుగా గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి(40) మృతిచెందాడు. మంగళవారం తెల్లవారుజామున 1:30 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడిక్కడే మృతిచెందినట్లు జడ్చర్ల ఎస్సై జయప్రసాద్ తెలిపారు. జడ్చర్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైలునుంచి జారిపడి యువకుడి మృతి

దేవరకద్ర, ఏప్రిల్ 15: మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు రైలు నుంచి జారి పడి యువకుడు మృతిచెందినట్లు మహబుబ్‌నగర్ రైల్వే ఎస్సై రాజు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. వనపర్తి జిల్లా అమరచింతకు చెందిన నరేందర్ కూమారుడు భరత్‌కుమార్(28) మంగళవారం హైదరాబాద్‌కు వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి శ్రీరాంనగర్ రైల్వే స్టేషన్‌లో రైలు ఎక్కాడు. డోర్ వద్ద నిలబడి ఉండడంతో ప్రమాదవశాత్తు రైలులో నుంచి దేవరకద్ర సమీపానికి రాగానే రైలునుంచి కిందపడి మృతిచెందాడు.

గల్లంతైన మృతదేహం లభ్యం

శివరాములు(ఫైల్)

బాలానగర్, ఏప్రిల్ 15: మండలంలోని మోతీగణపూర్ శివారు చెరువులో ఇద్దరు గల్లంతైన ఘటనలో పోలీసులు చేపట్టిన గాలింపు చర్యలు సఫలం కాలేదు. గంగాధర్‌పల్లికి చెందిన శివరాములు, యాదగిరి సోమవారం మధ్యాహ్నం మోతీగణపూర్ చెరువులో గల్లంతైన విషయం తెలిసిందే. సోమవారం రాత్రి వరకు పోలీసులు చెరువులో గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ మృతదేహాల జాడ కనిపించలేదు. మంగళవారం ఉదయం అగ్నిమాపక సిబ్బందితో చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం నాగరకర్నూలు నుంచి తెప్పించిన ప్రత్యేక బోటుతో చెరువులో గాలించగా.. మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో శివరాములు(50) మృతదేహం లభ్యమైంది. రాత్రి ఏడు గంటల వరకు గాలించినా యాదగిరి మృతదేహం లభించలేదు. బుధవారం ఉదయం గాలింపు చర్యలు కొనసాగిస్తామని ఎస్సై లెనిన్ తెలిపారు. శివరాములు మృతదేహాన్ని మహబూబ్‌నగర్ మార్చురీకి తరలించారు.

గన్నీబ్యాగుల పంపిణీలో అవకతవకలు

మక్తల్, ఏప్రిల్ 15 : మక్తల్ మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇవ్వాల్సిన గన్నీ బ్యాగులో భారీ మొత్తంలో అవకతవకలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగం నాయకుడు నర్సింహారెడ్డి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. యాసంగిలో వరిపంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మేందుకు రైతులు మక్తల్ పీఏసీసీఎస్‌కు వెళ్తే గన్నీ బ్యాగులు ఇవ్వకుండగా ఇబ్బందుల పాలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. పీఏసీసీఎస్ సిబ్బంది తమకు ఇష్టం వచ్చిన రైతులకు ఇష్టం వచ్చిన రీతిలో గన్నీ బ్యాగులను పంపిణీ చేసి, సామాన్య రైతులకు ఇవ్వడంలేదని విమర్శించారు.

మహిళలు నైపుణ్యత పెంచుకోవాలి

జడ్చర్లటౌన్, ఏప్రిల్ 15: మహిళలు స్వయం ఉపాధి శిక్షణలో నైపుణ్యత పెంపొందించుకోవాలని జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. మున్సిపాలిటీలోని ఉమెన్స్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం బ్యూటీషియన్ కోర్సు శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సతీశ్, సొసైటీ అధ్యక్షురాలు బాలమణి, రాధాకృష్ణ, నర్సింహ, పరమటయ్య, గోపాల్ గౌడ్ గంగాధర్‌గౌడ్, మహిళలు పాల్గొన్నారు.

పైపులైన్ లీకేజీ పనుల పరిశీలన

జడ్చర్లటౌన్, ఏప్రిల్15: సిగ్నల్‌గడ్డ వద్ద చేపడుతున్న తాగునీటి పైపులైన్ లీకేజీ పనుల దృష్ట్యా పలు వార్డుల్లో రెండు రోజులపాటు తాగునీటి సరఫరా ఉండదని మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత సూచించారు. పట్టణంలోని సిగ్నల్‌గడ్డ వద్ద చేపడుతున్న తాగునీటి పైపులైన్ లీకేజీ పనులను మంగళవారం ఆమె పరిశీలించారు. 3,4,14,15,1 6, 20వ వార్డుల్లో రెండు రోజులపాటు తాగునీటి సరఫరా ఉండదని తెలిపారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

● కలెక్టర్ సిక్తాపట్నాయక్

మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 15: అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిణి నియమించడం జరుగుతుందని, వారి పర్యవేక్షణలో అర్హుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలన్నారు. అదేవిధంగా భూ భారతిపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు బెన్ షాలం, సంచిత్ గంగ్వార్, ఆర్డీవో రాంచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల విజ్ఞప్తులు స్వీకరించాలి

భూ భారతి రెవెన్యూ చట్టంపై అవగాహన కల్పించేందుకు రెవెన్యూ గ్రామాల్లో ఈనెల 17నుంచి రెవెన్యూ టీంలు సందర్శించి ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో తాసీల్దార్లు, ఆర్ఐలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. భూ భారతి చట్టం అమలుకు పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలోని మద్దూర్ మండలాన్ని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

● ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర, ఏప్రిల్ 15: గ్రామీణ ప్రాంతంలోని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు, నాగారం సహకార సంఘం కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు 24గంటల్లో రైతు వ్యక్తిగత ఖాతాలో బోనస్‌తో కలిపి జమచేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే సోమవారం అకాల వర్షం కారణంగా మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులను పరామర్శించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కథలప్ప, సహకార సంఘం చైర్మన్లు డోకూర్ నరేందర్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఏవో రాజేందర్ అగర్వాల్ పాల్గొన్నారు.


దేవరకద్రలో ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎమ్మార్

నాణ్యమైన ధాన్యం తీసుకురావాలి

నారాయణపేట, ఏప్రిల్ 15: రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని కోటకొండ, అప్పిరెడ్డిపల్లిలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ శరణప్ప, కోటకొండ మాజీ సర్పంచ్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ మండలంలో..

మక్తల్, ఏప్రిల్ 15 : మండలంలోని జక్లేర్‌లో ఐకేపీ, డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాధాల క్రిష్ణారెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ మిథున్ చక్రవర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రంజిత్ రెడ్డి, శ్రీనివాసులు, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మసిగుండ్లపల్లిలో..

జడ్చర్ల(మిడ్జిల్), ఏప్రిల్ 15: మిడ్జిల్ మండలం మసిగుండ్లపల్లిలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ జ్యోతి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గౌడ్, నాయకులు చెన్నయ్య, శ్రీశైలం, రాములు, మల్లేశ్, తదితరులు ఉన్నారు.

భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

● అదనపు కలెక్టర్ మోహన్‌రావు

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

నవాబ్‌పేట, ఏప్రిల్ 15: పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ మోహన్‌రావు సూచించారు. నవాబ్‌పేట తాసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భూములకు సంబంధించి ఏమైనా పనులు పెండింగ్‌లో ఉంటే తక్షణమే పరిష్కరించాలని సూచించారు. మండల స్థాయిలో పరిష్కారం కాని వాటిని జిల్లా స్థాయికి పంపించాలని కోరారు. ఇటీవల ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూమాత రెవెన్యూ చట్టం పకడ్బందీగా అమల యేలా చూడాలన్నారు. భూమాత పథకంలో ఏమైనా సందేహాలుంటే జిల్లా అధికారులను సంప్రదించాలని కోరారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నవారి కోసం గ్రామాల్లో చేపడుతున్న సర్వే పకడ్బందీగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్, డీటీ గాయత్రి, ఆర్ఐ కిరణ్‌కుమార్, గాయత్రి తదితరులు ఉన్నారు.

నారాయణపేట, నాగర్‌కర్నూల్ సెషన్స్ జడ్జిలు బదిలీ

నారాయణపేట, ఏప్రిల్ 15 : రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం జరిగిన 38మంది జడ్జీల బదిలీల్లో భాగంగా ఉమ్మడి జిల్లాలోని నారాయణపేట, నాగర్‌కర్నూల్ సెషన్స్ జడ్జీలు బదిలీ అయ్యారు. నారాయణపేట ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ అబ్దుల్ రఫీ మహబూబ్‌బాబ్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జిగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మంచిర్యాల ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి బోయ శ్రీనివాసులు నారాయణపేటకు రానున్నారు. అలాగే నాగర్‌కర్నూల్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న రాజేశ్‌బాబు తెలంగాణ స్టేట్ వక్ఫ్ ట్రిబ్యునల్ చైర్మన్‌గా బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఫస్ట్ అడిషనల్ సెషన్స్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న డి.రామకాంత్ ఇక్కడికి రానున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఠాణాను శుభ్రంగా ఉంచుకోవాలి:ఎస్సీ

మరికల్,ఏప్రిల్ 15: పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్సీ యోగేశ్‌గౌతమ్ పేర్కొన్నారు. మరికల్ పోలీస స్టేషన్‌ను మంగళవారం ఎస్సీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పని తీరుపై ఆరా తీశారు. 5ఎస్ ఇప్లిమెంటేషన్ ఎలా చేస్తున్నారని ఆడిగి తెలుసుకున్నారు. పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం పోలీసులతో విధి నిర్వహణ గురించి ఆరా తీశారు. రోజువారీ ఫిర్యాదులు గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీఐ రాజేందర్‌రెడ్డి, ఎస్సై రాము పాల్గొన్నారు.

కవి సమ్మేళనానికి ఎంపిక

నారాయణపేట, ఏప్రిల్ 15: మే 8న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనానికి నారాయణపేటలోని మైనార్టీ గురుకుల పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు హరీశ్‌బాబు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 15: యూనివర్సిటీ ఒప్పంద అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పీయూటీఏ (పాలమూరు యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్) నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం యూనివర్సిటీ ప్రధాన ముఖద్వారం ఎదుట ఒప్పంద అధ్యాపకులు బైఠాయించి ఆందోళన చేశారు. అనంతరం పీయూ రిజిస్ట్రార్ రమేశ్‌బాబుకు సమ్మె నోటీసును అందజేశారు. కార్యక్రమాల్లో నాయకులు శ్రీధర్‌రెడ్డి, భూమయ్య, రవికుమార్, విజయ భాస్కర్, ప్రభాకర్‌రెడ్డి, సోమేశ్వర్, సుదర్శన్‌రెడ్డి, రవికుమార్, మృదుల, అర్జున్‌కుమార్, జ్ఞానేశ్వర్, జమ్మికార్టన్, గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

స్వదేశీ వస్తువులనే కొనాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 15: